అప్పన్నను దర్శించుకున్న అరకు ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామి వారిని అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం తదితరులు దర్శించుకున్నారు. ఆలయ పర్యవేక్షకులు వెంకటరమణ పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత ఆయన కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని తమ గోత్ర నామాలతో స్వామివారికి సంకల్పం చేయించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. పర్యవేక్షకులు స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

టీడీపీపై గురుతర బాధ్యత

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా మాత్రమే ఎన్డీయేకి మద్దతు ఉండాలి

విదసం డిమాండ్

విశాలాంధ్ర - గాజువాక: రాజ్యాంగ పరిరక్షణ, స్టీల్‌ప్లాంట్ రక్షణ, ప్రత్యేక హోదా సాధనే ప్రధాన షరతులుగా ఉండాలని, ఎన్డీయేకి టీడీపీ మద్దతు లౌకిక వాదానికి ముప్పు అయినప్పటికీ బీజేపీ నుండి రాజ్యాంగానికి ముప్పు రాకుండా, స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణ కాకుండా, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో అభివృద్ధి, ఉపాధి పెరుగుతుందని రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని దానికి అనుగుణంగా మాత్రమే చంద్రబాబు మద్దతు ఉండాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. మంగళ వారం ఉక్కు నగరం ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో విదసం ఐక్య వేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు తీర్మానం ప్రవేశ పెట్టారు. బాపట్ల, ఏలూరు, పశ్చిమ, తూర్పు గోదావరి, అంబెడ్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, తూర్పు గోదావరి జిల్లాల నుండి హాజరైన కార్యవర్గ, సమితి సభ్యులనుద్దేశించి వెంకటరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీజేపీ ఓడినా ఆంధ్ర ప్రజల దయా దాక్షిణ్యాలపైనే మోడీ ప్రధాని అయ్యారని, మోడీ ఐదేళ్ల ప్రధానిగా ఉండాలి అంటే లౌకిక వాదులు, ముఖ్యంగా ఆంధ్రుల అవసరాలు గుర్తెరిగి మసులుకోవాలని హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా ఇన్‌చార్జి బొంత శ్యామ మాట్లాడుతూ రాజ్యాంగంపై మళ్ళీ కారు కూతలు కూస్తే చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి మోడీని గద్దె దించడం ఖాయం అన్నారు. ఎస్ఆర్ వేమన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ జిల్లాల కన్వనర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరియార్ అంబెడ్కర్ (ఏలూరు) రేవు తిరుపతిరావు, గుబ్బల శ్రీనివాసరావు (కోనసీమ), బొంత శ్యామ్ రవి ప్రకాష్ (తూర్పు గోదావరి జిల్లా), రామకృష్ణ,(కాకినాడ), వడ్లమూరి ఫ్రాన్సిస్, (అనకా పల్లి), సోదాదాసి సుధాకర్ (విశాఖ), పాల పోలారావు (శ్రీకాకుళం), చిట్టిబాబు (చీరాల) తదితరులు పాల్గొన్నారు.

జీవో 596ను రద్దు చేయాలి: కేవీపీఎస్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖపట్నం జిల్లాలోని ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలంలోనూ, విజయనగరం జిల్లాలోని భోగాపురం చుట్టుప్రక్కల మండలాలైన పూసపాటి రేగ, డెంకాడ, నాథవలస తదితర మండలాలలోని దళితుల భూములను జీవో 596ను అడ్డం పెట్టుకొని దళితులు, మిగిలిన సామాజిక వర్గాల భూములను కారుచౌకగా ప్రభుత్వ సహకారంతో దౌర్జన్యంగా భూ బకాసురులు స్వాధీనం చేసుకోవడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం తీవ్రంగా ఖండించింది. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో టి.చిరం జీవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చ జరిగింది. గత ప్రభుత్వం నిలిపివేసిన 27 దళిత పథకాలను కొత్త ప్రభుత్వం అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, గత ప్రభుత్వం మాదిరి సబ్ ప్లాన్ నిధులను జనరల్ పథకాలకు మళ్లించకుండా చూడాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రారంభించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటా యించి, దళిత గిరిజన, బలహీనవర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే రుణాలను మంజూరు చేయాలని, దళిత గిరిజన, పేటలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలో అన్యాక్రాంతమవుతున్న దళితుల భూములను క్షేత్ర స్థాయి పరిశీల నకు ఈ నెల 15వ తేదీ శనివారం దళిత, మిగిలిన సామాజిక వర్గాల గ్రామాలకు వెళ్లి పరిశీలించాలని తీర్మానించింది. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి, జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షులు వైటి దాస్, వై.రాజు, జిల్లా సభ్యులు పెంటా రావ్, జిల్లా ఉపాధ్యక్షులు పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో అవకతవకలపై విచారణ జరపాలి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ ఏనుగులపాలెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వర్క్‌లో అవకతవకలు జరుగుతున్నాయని విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీలో బయట ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తుల పేర్లు మీద మస్తర్లు వేసి, వారికి తెలియకుండా జాబ్ కార్డు తీసుకొని, వాళ్ళ పేర్లు మీద నగదు లావాదేవీలు చేస్తున్నట్టు గ్రామంలో ప్రజలు ఆరోపించారు. చాలా రోజుల నుండి తమ గ్రామానికి వీఆర్పీ లేకపోవటం వలన ఎవరు పడితే వాళ్ళు ఇష్టాను సారంగా అక్రమంగా పనులు చేయిస్తున్నారని, వాళ్లకు నచ్చిన వాళ్ళకి ఒక్కో కార్డుకి 500 రూపాయలు తీసుకొని జాబ్ కార్డులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక్కో గ్రూపునకు ఒక్కొక్క మేట్‌ని పెట్టి వాళ్ల ద్వారా కూడా వారానికి ఒక్కొక్కరి దగ్గర నుండి 100 రూపాయలు మేట్ ద్వారా కలెక్ట్ చేస్తు న్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఎవరైతే మేట్‌లు ఉన్నారో వాళ్లు అక్కడ పని చేయకపోగా, వాళ్లు బయట తమ సొంత పనులు చేస్తూ ఇక్కడ మస్తర్లు వేయించుకుంటున్నారని ఆరోపించారు. అయితే ఈ విషయం మీద మంగళవారం పద్మనాభం మండలం ఎంపీడీవోకి ఏనుగుల పాలెం గ్రామస్తులు వినతి అందించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో వెంటనే విచా రణ జరిపించి, నిజంగానే అవకతవకలు జరిగినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు మాట ఇచ్చారు.

ప్లే స్కూల్స్ ముసుగులో ప్రైమరీ తరగతులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ప్లే స్కూల్స్ ముసుగులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విశాఖ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) నాయకులు విశాఖ జిల్లా విద్యా శాఖాధికారిణి యల్.చంద్రకళని కోరారు. సిటీ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పూర్వ ప్రాథమిక తరగతులతో పాటు ప్రాథమిక తరగతులు కూడా నిర్వహిస్తున్నారని, అటువంటి విద్యార్థులు ఆన్లైన్‌లో కూడా నమోదు కాబడడం లేదని అన్నారు. కనుక గుర్తింపు లేని పాఠశాలలపై అధికారులు ఆయా స్కూల్స్‌పై తగు చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు కోరారు. డీఈఓని కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.భాస్కరరావు, జాయింట్ సెక్రటరీ గిరీష్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, ఫణీంద్ర తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: నేడు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వానికి ఏపీ బిల్డింగ్ అండ్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని మూలపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు సమావేశం సంఘం గ్రామం అధ్యక్షులు సిహెచ్.అప్పలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ 2013లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వివిధ పథకాలు అమలులో ఉన్నాయన్నారు. జగన్ అధికారంలోకి రాగానే నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడన్నారు. ఇసుక పాలసీ అంటూ ఇసుక వ్యాపారం మొదలుపెట్టి ఇసుక కొరత సృష్టించి కార్మికుల ఆకలి చావులకు, అప్పులకు కారకుడయ్యారన్నారు. సంక్షేమ బోర్డుపై కన్ను వడి బోర్డులోని నిధులను విడతల వారీగా రూ.16 వందల కోట్లు తీసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నవరత్నాలకు ఆ నిధులను వాడు కున్నారన్నారు. బోర్డులోని సభ్యులకు క్లెయిమ్‌లు చెల్లించకుండా కార్మికులను తిప్పలు పెడుతున్నారన్నారు. కార్మికుల పని ప్రదేశంలో ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైనా చనిపోయిన, లేదా సహజ మరణం పొందిన పట్టించుకునే నాధుడు లేడన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా ఒకే తరహాలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునః ప్రారం భించాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం గ్రామం అధ్యక్షులు అప్పలరాజు, కార్యదర్శి మారేడు పూడి సత్యనారాయణ, పల్ల నాగరాజు, తోట రాజు, ఉప్పిలి ఆదినారాయణ, చిన్ని శ్రీను, శేషు, ఎం.రాము, తోట ఈశ్వరరావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పున రుద్ధరించాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుక్క ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళ వారం దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికా రంలోకి రాగానే నవరత్నాల పేరుతో అవన్నీ తొలగించేసి కార్మికులను మోసం చేశాడన్నారు. కొత్త ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం కార్యదర్శి ఎడ్ల రాము, గుమ్మడి సన్నీ గద్దర్, ఎల్లారావు, హరీష్, పాళ్ళ పల్ల, అవల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేపగుంట పైడిమాంబ పండగ

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 94వ వార్డు పరిధిలోని వేపగుంట పరిసర గ్రామాల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుండి వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మామిడి రాజు ఆహ్వానం మేరకు జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు శ్రీ పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మన ఈ ప్రాంతం సుఖసంతోషాలతో వర్ధి ల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బల్ల రాంబాబు, తెలసరి కనకరాజు, చేవ్వేటి జల్లుబాబు, మామిడి కిరణ్, పువ్వాడ త్రినాథ్, సత్యానంద్, సంతోష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ నల్లమారమ్మ తల్లి పండగ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పాండు రంగ పంచాయతీ కుర్రపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ నల్లమా రమ్మ తల్లి పండగను గ్రామ ప్రజలు జరుపుకున్నారు. అమ్మవారి ముఖ్య పూజను రీసు వారి కుటుంబం నుండి పూజారి వంటి కాలుపై నడిచి అమ్మవారి మొక్కుబడిని చెల్లిం చారు. కాగా ఉదయం నుంచే గ్రామస్తులు అందరూ అమ్మ వారికి పూజలు, మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, నాయకులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి బెహర ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు పాత గోపాలపట్నంలో శ్రీ సీతారామ అభయాంజనేయ గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ తోట పోలమాంబ అమ్మవారి పండుగ మహొత్సవములు సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పొట్నూరి శంకర్రావు, బల్లంకి వెంకట్రావు, పిఎస్ రాజు, ఓ.అప్పలరాజు, పసుపు రెడ్డి రమణ, సంజీవరావు, మూర్తి, జోన్స్ రాజు, గొలగాని సంతోష్ కుమార్, పల్లా రంగ, జనపరెడ్డి సతీష్, జనపరెడ్డి కామేష్, ఉష, కుమారి, గొద్దు నాగరాజు, కన్వీనర్లు, ఆలయ కమిటీ, గ్రామ కమిటీ, గ్రామ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - పరవాడ: విద్యుత్ షాక్‌తో ఒక వ్యక్తి తీవ్ర గాయాలు పాలయ్యాడు. గొర్లివానిపాలెం పరిధి గౌతు లచ్చన్న కూడలి సమీపంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. పరవాడ గ్రామానికి చెందిన తేలు రాజు అనే వ్యక్తి క్యాటరి ంగ్ సర్వీస్ నిర్వహిస్తుంటాడు. చికెన్ కొనుగోలు కోసం అతడు సుభద్ర సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్ వద్ద వేచి ఉన్నాడు. అదే సమయంలో 400 కిలోవాట్ హై

టెన్షన్ లైన్ రిపేర్ చేస్తుండగా వైర్ తెగి కిందనున్న 200 కిలో వాట్ హెచ్‌డి లైన్‌పై పడింది. ఈ సంఘటనలో తేలు రాజు విద్యుత్ ఘాతానికి గురై స్పృహ కోల్పోయాడు. వెంటనే అతన్ని సమీపంలోని పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అగనంపూడి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా తల వెనుక చెవి భాగం కింద గాయం కావడంతో చికిత్స అందిం చారు. ఈ సంఘ టనలో అనేకమంది టీవీలు, విద్యుత్ పరికరాలు మరమ్మత్తులు గురయ్యాయి. టవర్ లైన్ పనులు చేస్తుండగా కిందనున్న 200 కెవి హై టెన్షన్ విద్యుత్తు లైన్ నుంచి సరఫరాను

హత్య కేసులో ముద్దాయికి పదేళ్లు కఠిన కారాగార శిక్ష

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలోని నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 2014 అక్టోబర్ 25న నమోదైన హత్య కేసులో నిందితుడైన పైల రమణకు 10 ఏళ్లు కఠిన కారాగార శిక్ష రూ.10,00,000/- జరిమానాను విశాఖపట్నం పి.డి.జె కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ విధించినట్లు జిల్లా ఎస్పీ కె.వి .మురళీకృష్ణ తెలిపారు. 2014 అక్టోబర్ 25న సాయంత్రం 5.30 గంటలకు ఏ.శరభవరం సంతకు వ్యవసాయానికి ఉపయోగించే ఎరువులు, క్రిమిసంహార మందులు కొనుగోలు చేయడానికి మృతుడు సుర్ల వెంకటరమణ వెళ్లగా అదే గ్రామానికి చెందిన నిందితుడు పైల రమణ, మృతుడిని చూసి గతంలో వీరిద్దరి మధ్య చాలా కాలంగా నలుగుతున్న భూ తగాదాలు దృష్టిలో ఉంచుకొని నిందితుడు, మృతుడు సుర్ల వెంకటరమణను హత్య చేయాలనే ఉద్దేశంతో గొడవపడి రాయితో మొహంపైన, తల పైన కొట్టి గాయపరిచినట్లు, మృతుడు చెవి, నోరు, ముక్కు నుండి రక్తం కారి చనిపోయినట్లు సదరు విషయం తెలిసి మృతుడు తల్లి (ఫిర్యాది) గ్రామస్తులు నాతవరం పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును అప్పటి నర్సీపట్నం రూరల్ సిఐ దాశరథీ నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేయగా, సిఐ గపూర్ న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. 10 సంవత్సరాలుగా వాదనలు వింటున్న న్యాయస్థానం మంగళవారం ముద్దాయి పైల రమణకు 10 సం.,లు కఠిన కారాగార శిక్ష రూ.10,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.10,00,000/-లో రూ.9,50,000/- మృతుని కుటు oబానికి నష్ట పరిహారంగా ఇవ్వాలని రూ.50,000/- ప్రాసిక్యూషన్ ఖర్చులు క్రింద జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసులో పి.పి. కాంద్రేగుల జగదీశ్వరరావు వాదనలు సమర్థిస్తూ పి.డి.జె కోర్టు, విశాఖపట్నం ఈ తీర్పును వెల్లడించింది. కాగా దర్యాప్తు అధికారులను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు.

చెత్త పన్ను నిలిపివేయడంపై హర్షం

విశాలాంధ్ర - భీమిలి: రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలు, నగర, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తపన్ను వసూళ్లను నిలిపివేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ అన్నారు. ఈ సందర్భంగా చిట్టివలసలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు చెల్లించే ఇంటి పన్నుకు లైబ్రరీ, శానిటేషన్, ఫైర్, స్పోర్ట్స్, వీధిలైట్లు వంటి సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యతలు ఆయా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలపై ఉన్నాయని గుర్తు చేశారు. ఇక జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక చెత్త సేకరణ పేరుతో యూజర్ చార్జీలను వేరు చేసి, ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని గతంలోనే తాను ఈ విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి, ఆ చెత్త జీవోను రద్దు చేయాలని వినతులిచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబును అధికారంలోకి తెచ్చిన ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రమాణ స్వీకారం కాకముందే చెత్తపన్ను వసూళ్లను నిలిపివేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమవరపు ప్రకాష్, అల్లు రవి, పల్ల అప్పలకొండ, చెన్నమల గిరి, పెంద్యాల మహేష్, పిట్ట రామారావు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ పండగ

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ అడవివరం పరిసర గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ మహోత్సవం ఈనెల 18న అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఏడుగురు సోదరీమణులు పండగలు వరుసగా లండవంశీయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్య ంలోనే గత ఆదివారం మరిడిమాంబ పండగ వైభవంగా జరిపించగా తాజాగా మంగళవారం ముత్యాలమ్మ పండగను ఘనంగా నిర్వహిం చారు. లండగరువు, విజనిగిరిపాలెం మధ్య పొలాల్లో ఉన్న సతకం పట్టు ఆలయంలో అమ్మవారికి తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున పూజారి వంశీయులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు గావించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పసుపు, కుంకమలు సమర్పిం చుకొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పూజారులు లండవంశీయులు, స్థానిక యువత పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం గొట్టిపల్లి జడ్పీ హైస్కూల్లో 2005-06 సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మంగళవారం గుడిలోవ రిసార్ట్స్‌లో కలుసుకొని పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 19 సంవత్సరాల తరువాత సుమారు 30 మంది వివిధ వృత్తుల్లో స్థిరపడి అందరూ ఒకచోట కలిసి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులు కొంతమంది పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరూ వారి జీవితంలో జరిగిన సంఘటనలను మిత్రులతో కష్టసుఖాలను పంచుకొని భవిష్యత్తు కాలంలో ఒకరికి ఒకరు తోడు ఉంటామంటూ భరోసా కల్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో దొంతల శ్రీరామ్, సవరవిల్లి అనిల్, కర్రోతు ధనలక్ష్మి, వెన్ని సురేష్, కంది జ్యోతి, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, కరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడే యోచనలో వైసిపి నాయకులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని అందుకే అనేక మంది వైసీపీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. వైసిపి నేతలు ప్రస్తుత పరిస్థితులలో "శరణమా - రణమా" అని తేల్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ఇదే అంశంపై వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి.వి రామ్ మాట్లాడుతూ వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు ఆ పార్టీ ముఖ్య నాయకులు వైసీపీకి వీడ్కోలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. సాక్షాత్తు నెల్లూరు మేయర్ వైసీపీకి వీడ్కోలు చెబుతున్నారని ప్రస్తావించారు. వైసీపీలో ముందు నుంచీ కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి నియంత పాలన కొనసాగిందని కనీసం ఆ పార్టీ ముఖ్య నాయకులకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదన్నారు. పార్టీ అధినేతతో ఇతర నాయకులు కలవకుండా ధనుంజయ రెడ్డి అడ్డుకునేవారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లోనే వైసీపీ పూర్తిగా నిర్వీర్యం కావడం ఖాయమని బి.వి.రామ్ జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో టిడిపి 14వ వార్డు అధ్యక్షుడు వి.వి.వసంతరావు, ఉప్పలపాటి కూర్మారావు, బి.రమాదేవి, కొయ్య రామకృష్ణ, కే.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ జగదీశ్వరరావు

విశాలాంధ్ర - ఆనందపురం: గర్భిణీల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణీలను మూడు నెలలలోపుగానే నమోదు చేయాలన్నారు. గర్భిణీలను త్వరగా నమోదు చేయడం వల్ల అవసరమైన సేవలు ఇవ్వడానికి వీలు అవుతుందని ఆయన చెప్పారు. అవసరమైన స్కాన్స్ జిల్లా వైద్య శాఖ గుర్తించిన స్కానింగ్ సెంటర్స్‌లో చేయించాలని ఆదేశించారు. పీహెచ్‌సీ వైద్య అధికారి నుంచి వచ్చే స్కాన్స్ చేయడానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. గర్భిణీలు, బాలింతలు తల్లి బిడ్డ వాహనం సేవలు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఆశ కార్యకర్తలు ఈ ఆశ యాప్‌ను ప్రతిరోజూ ఉపయోగించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. డయేరియా వ్యాధులు రాకుండా అవస రమైన చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దలకు బీసీజీ వాక్సినేషన్ కార్యక్రమంపై ఆయన సమీక్షించారు. తొలుత నూతనంగా నిర్మిత మవుతున్న భవనంలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమావతి, ఎన్‌హెచ్ఎం పరిపాలన అధికారి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం.గంగు నాయుడు, షహనాజ్ సాధియా, జిల్లా కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి నాగ భూషణం పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

విశాలాంధ్ర - సాగర్‌నగర్: చంద్రబాబు హయాంలోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని విశాఖకు చెందిన ప్రముఖ సామాజిక రాజకీయ విశ్లేషకురాలు డా. ఊహ మహంతి అన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపారు. గత మూడు పర్యాయాల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు పరిపాలించిన సమ యంలోనే మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, ఇప్పుడు నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోదీ కూడా సహకారం అందిస్తారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, సంస్కరణలు దేశాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు దోహద పడతాయని చెప్పారు.

లయన్స్ కాన్సర్, జనరల్ ఆసుపత్రిలో ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్‌మెంట్ వైద్య సేవలు

- ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: లయన్స్ కాన్సర్ జనరల్ ఆసుపత్రిలో ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్‌మెంట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరావు తెలిపారు. అమెరికాలో ప్రముఖ వైద్యుడుగా పేరు గాంచిన డాక్టర్ గౌరీ భవన్ పోతిని పర్యవేక్షణలో రోగులకు సేవలు అందుబాటులో ఉంటాయ న్నారు. సాంప్రదాయక నొప్పి నిర్వహణ వలే కాకుండా, ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్‌మెంట్ నొప్పి యొక్క సంకేతాలను జోక్యం చేసుకోవడానికి అంతరాయం కలిగించడానికి కనిష్ట ఇన్వాసివ్ విధానాలను ఉపయో గిస్తుంది. వీటిలో స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, ఉమ్మడి ఇంజెక్షన్లు లేదా ఇతర చికిత్సలు ఉంటాయన్నారు.

వీటిలో మయోఫాసషల్ ప్లాన్స్, మేజర్ జాయింట్ ఇంజెక్షన్స్, సర్వకల్ డైస్తోపియా, మైగ్రెన్, కార్పల్ / ఉల్నార్ టన్నెల్స్, క్రోనిక్ నెక్‌లో బ్యాక్ పెయిన్ ఇవాల్యుయేషన్, ఎక్స్ట్రేమిటీస్ పెయిన్, కాంట్రాక్చర్స్ అండ్ స్పషమ్స్ తదితర సమస్యలు కి మిండ్ రే -70 అల్ట్రా సోనోగ్రఫీ ద్వారా అదునతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బొటులినుమ్ టాక్సిన్ ట్రీట్మెంట్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు కోరారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

రాష్ట్ర సర్కారుకు ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: టిడిపి నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి రాష్ట్ర ప్రజలకు వారి సంక్షేమం, వాస్తవిక జీవన ప్రమాణాల అభివృద్ధి గూర్చి ఎన్నికల్లో ఇచ్చిన రకరకాల హామీల ఫలితంగా అసాధారణ విజయాన్ని సాధించిందని ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ భావిస్తున్నామని జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు యం.తిరు పతిరావు తెలిపారు. పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో మీరు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ పాలన పట్ల వ్యతిరేకతతో పాటు సూపర్ సిక్స్ పేరిట ఆరు గ్యారంటీలకి తోడు ఇంకా చిన్నాపెద్దా అనేక సంక్షేమ పథకాలపై కూటమి హామీల ప్రభావం ప్రజల్ని ప్రభావితం చేసిందని భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు వారిలో భాగమైన కార్మిక, రైతు, కూలీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళా రంగాలకిచ్చిన పలు హామీల్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

గ్రాఫైట్ రిఫ్రిజిరేటర్స్‌ను పరిచయం చేస్తున్న హయర్ ఇండియా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో గృహోపకరణాలు అనగానే ప్రతీ ఒక్కరికి గుర్తుకు వచ్చే పేరు హయర్ ఇండియా. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తుల్ని భారతదేశానికి అందించిన హయర్ ఇండియా.. వరుసగా 15 ఏళ్లపాటు నెంబర్ వన్ గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్‌గా చరిత్ర సృష్టించింది. ఇప్పుడు తాజాగా ప్రస్తుత సీజన్‌కు ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రాఫైట్ సిరీస్‌ను ఆవిష్కరించింది. ఇది ఆధునిక భారతీయ గృహాల సౌందర్యాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లే అద్భుతమైన మ్యాట్టే ఫినిషింగ్‌తో వస్తుంది. అన్నింటికి మించి ఇవి సమకాలీన డిజైన్‌తో ప్రీమియం రేంజ్ స్టీల్ డోర్ రిఫ్రిజిరేటర్‌లు. ఈ సిరీస్ 205 లీటర్ల నుంచి 602 లీటర్ల వరకు సామర్థ్యంలో అందు బాటులో ఉంటుంది. ప్రీమియం క్వాలిటీపై దృష్టిసారించి ఉత్పత్తుల్ని రూపొందిస్తుంది హయర్ ఇండియా. ఇప్పుడు తాజాగా ఆవిష్కరించిన సరికొత్త రేంజ్ రిఫ్రిజిరేటర్‌లు సొగసైన మ్యాట్టే ఫినిషింగ్ డిజైన్‌ను కలిగి ఉంటాయి.

వీధి కుక్కల కోసం స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఇటీవల కాలంలో 75వ వార్డులో వీధి కుక్కల స్వైర విహారం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 75వ వార్డులో వీధి కుక్కలకు పట్టుకోవడం జరిగింది.

75వ వార్డులో దోమల మందు పిచికారి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ఇటీవల కాలంలో 75వ వార్డులో దోమలవలన ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో దోమల మందు పిచికారీ చేయించారు. దోమలతో పడుతున్న ఇబ్బందులను 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి 75వ వార్డులో దోమల నిర్మూలన కోసం వార్డు మొత్తం ఫాగింగ్ చేయించారు.

70 ఎకరాల మెగా ఫుడ్ పార్క్

భూములకు జవహర్‌రెడ్డి కుట్ర

స్కాంకు బాధ్యులైన జవహర్ రెడ్డి, విజయనగరం కలెక్టర్, ఆర్డీవోలను సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలి

జనసేన నేత పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్రాలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వందల కోట్ల భూ దందాలు, కబ్జాలు బయటపడుతూనే ఉన్నాయని జనసేన నాయకుడు పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. మంగళవారం పౌర గ్రంథాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా జవహర్ రెడ్డి గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం భోగాపురం మండలం బసవపాలెంలో మెగా ఫుడ్ పార్క్‌కు కేటాయించిన 70 ఎకరాల ఏపీఐఐసీ భూములకు జవహర్ రెడ్డి ప్రీహెూలర్డ్ సర్టిఫికేట్లు జారీ చేయించి రిజిస్ట్రేషన్లకు సిద్ధం చేశారని, కుంభకోణం బయటపడడంతో సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారులు అందుకు నిరాకరించడంతో 200 కోట్ల రూపాయలకు పైగా విలువైన భూ స్కాం ఆగిందని చెప్పారు. ఆయన మంగళవారం విశాఖలో విలేకరులతో మాట్లాడుతూ, ఇందులో ఏపీఐఐసీ సేకరించిన 50 ఎకరాల డీ పట్టా భూములతో పాటు,మరో 20 ఎకరాల ప్రభుత్వ భూములకు కూడా ప్రైవేటు వ్యక్తులే యజమానులన్నట్లు నకిలీల పేరిట ఫ్రీ హెూల్డ్ పట్టాలు జవహర్ రెడ్డి జారీ చేయించారని ధ్వజమెత్తారు. మెగా ఫుడ్ పార్క్‌కి బసవపాలెం సర్వే నెంబర్-22, 23, 24, 79,80,81,82,83ల్లోని ఈ భూములను 2019 ఫిబ్రవరి 13వ తేదీన జీవోఎంఎస్ నెంబర్.139 క్రింద కేటాయించారని చెప్పారు. మూడు సంవత్సరాల్లో ఈ భూముల్లో ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలని అదేశించారని, అయితే ప్రభుత్వం మారడంతో, ప్రోత్సహం లేకపోవడంతో ఫుడ్ పార్క్ ఏర్పాటు కాలేదని అన్నారు. నిబంధనల మేరకు ఏర్పాటు చేయలేకపోతే భూమిని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని, అయితే తమ ఇబ్బందులను తెలియజేస్తూ భూమి కేటాయింపజేసుకొన్న సంస్థ హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకొందని వివరించారు. భోగాపురం విమానాశ్రయం కేంద్రంగా వందల ఎకరాలను అప్పటికే జీవో 596ను అడ్డం పెట్టుకొని దళితుల నుంచి బలవంతంగా లాక్కొని రిజిస్ట్రేషన్ చేయించుకొన్న జవహర్ రెడ్డి ముఠా కన్ను వీటిపై పడిందని అన్నారు. అధికార దాహంతో పారిశ్రామిక వేత్త చేతుల్లో కాకుంటే ప్రభుత్వ విభాగమైన ఏపీఐఐసీ చేతుల్లో వుండాల్సిన ఈ భూములు రైతుల చేతుల్లోనే వున్నట్లు జవహర్ రెడ్డి ముఠా చూపించిందని చెప్పారు. జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో, ఎంఆర్ వోలపై జవహర్ రెడ్డి వత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వమే స్వయంగా గతంలో కేటాయించిన భూములను రైతుల చేతుల్లో వున్నట్టు ఫ్రో హెూల్డ్ సర్టిఫికేట్ లు జారీ చేయించి, వారితో రిజిస్ట్రేషన్ చేయించుకోనేందుకు సిద్ధమయ్యారని చెప్పారు.

విద్యాకానుక కిట్ల నాణ్యతపై

అధికారులు దృష్టి పెట్టాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి: ప్రతీ ఏడాది మొదటి విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పంపిణీ చేసే విద్యా కానుక కిట్ల నాణ్యత విషయంలో అధికారులు దృష్టి పెట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూక రాజు మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతీ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తుందని అన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రంగులకు, ఫోటో స్టిక్కర్లకు ప్రాధాన్యత ఇచ్చారే తప్పా నాణ్యతపై శ్రద్ధ తీసుకోలేదని అన్నారు. స్కూల్ బ్యాగులు, బెల్టులు, షూలు విద్యార్థులకు ఇచ్చిన మొదటి నెల నుండే చిరిగిపోవడం మొదలవుతుందని అన్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు వారి అనుచరగనాలకు కాంట్రాక్టులు ఇచ్చి నాసిరకం మెటీరియల్ వాడారని గంటా నూకరాజు ఆరోపించారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప జగన్ రెడ్డి సర్కార్ చేసిన నిర్వాకం ఏమి లేదని అన్నారు. దయచేసి విద్యాశాఖ అధికారులు పునరాలోచన చేసి ప్రస్తుత ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందించే ఏ కానుక అయినా నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు విజ్ఞప్తి చేసారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం వేరని అన్నారు. విద్యకు సంబంధించి నారా చంద్రబాబు నాయుడు చరిష్మా అధికారులు గుర్తించాలని గంటా నూకరాజు అన్నారు.

కుషాక్ ఆనిక్స్‌ని ఆటో ట్రాన్స్‌మిషన్‌తో సిద్ధం చేసిన స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో ప్రీమియం కార్ల సెగ్మెంట్ లో అగ్రగామిగా ఉన్న స్కోడా కార్లు. అద్భుతమైన ప్రీమియం ఫీచర్లతో భారతీయులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా చెప్పారు.

స్కోడా కూడా అద్భుతమైన ఫీచర్లు కలిగిన కార్లని అందిస్తుందన్నారు. మరోవైపు స్కోడా ఆటో ఇండియా తమ నిరంతర వ్యూహాల్లో భాగంగా, 5 స్టార్ సేఫ్ ఫ్లీట్‌లో మరో అప్ డేట్ ను అందించిందన్నారు. అదే కుషాక్ ఆనిక్స్ ఏటీ అని, స్కోడా అభిమానులు వినియోగాదరులకు అధిక విలువను అందించే లక్ష్యంతో ఆనిక్స్‌ను అందిస్తుందన్నారు. నిజానికి వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ కారుని 2023 మొదటి త్రైమాసికరంలో విడుదల చేశారని, ఇప్పుడు స్కోడా ఆటో ఇండియా, తాజాగా వినియోగాదురుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా, ఇప్పుడు కుషాక్ ఆనిక్స్‌లో ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌ను ప్రవేశపెట్టిందన్నారు.